

ప్రజల ఆరోగ్యమే ఎన్డీయే కూటమి లక్ష్యం 8

18వ వసంతంలోకి...
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# ప్రత్యేక కార్యాచణతో అభివృద్ధి ప్రణాళికల అమలు

- ఆకాంక్షిత బ్లాకుల్లో విద్య, వైద్యం, పోషణపై ప్రత్యేక దృష్టి
- వంద శాతం ఫలితాలు సాధించే దిశగా అధికారుల కృషి
- పెనుగంచిప్రోలు క్షేత్రస్థాయిలో కలెక్టర్ డా. లక్ష్మీశ విస్తృత తనిఖీలు







**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి ప్రణాళికలు అమలుచేస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో సమగ్రాభివృద్ధిలో ఈ రెండు బ్లాకలను ముందంజలో నిలిచేలా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షిత బ్లాక్ అయిన పెనుగంచిప్రోలులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వివిధ సూచికల్లో ప్రగతికి అమలుచేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. పోషణకు సంబంధించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు, వాటి అమలుతీరును పరిశీలించడంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి పూర్వ ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల శారీరక, మానసిక ఆరోగ్య వికాసానికి అందుబాటులో ఉన్న వసతులు, ఇంకా అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వైద్య ఆరోగ్య రంగంలో సూచికల్లో ప్రగతికి సంబంధించి ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వే (ఎన్‌సీడీ 3.0)లో మిగతా 2లో



## నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ - 2025 ఘనంగా ప్రారంభం

తయారీదారులతో నేరుగా అమ్మకాలతో తక్కువ ధరల్లో వస్తువులు

హస్తకళలను ఆదరించి చేనేతను ప్రోత్సహించడమే లక్ష్యం

స్థానికులను ఆకట్టుకునే విధంగా రకరకాల కళాత్మక వస్తువులు, వస్త్రాలు ప్రదర్శన

చేనేత, హస్త కళాకారులను ఆదరించాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీషా

వివరాలు 2లో...

# ఎన్నికల్లో పీవో, ఏపీవోల పాత్ర కీలకం

- ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహనతో విధులు నిర్వర్తించాలి
- చిత్తశుద్ధి, అంకితభావంతో నిష్పక్షపాతంగా పోలింగ్ నిర్వహించాలి
- పీవో, ఏపీవోల శిక్షణలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రిసైండింగ్ అధికారులు (పీవో), సహాయ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో) పాత్ర కీలకమని.. వీరు ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహన పెంచుకొని చిత్తశుద్ధి, అంకితభావంతో నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఈ నెల 27న ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన



మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 272 మంది పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పోలింగ్‌కు ముందు సన్నద్ధత, పోలింగ్ స్టేషన్ నిర్వహణ, పోలింగ్‌కు అవసరమైన సామగ్రి, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, పోల్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వివిధ రకాల ఫారాలపైనా అవగాహన కల్పించారు. నేరుగా బ్యాలెట్ బాక్సు పనితీరును పీవో, ఏపీవోలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశముంది? వాటిని అప్పటికప్పుడు ఎలా అధిగమించాలనే విషయాలను శిక్షణ కార్యక్రమాల ద్వారా తెలుసుకోవాలన్నారు. ఇదివరకు ఎన్ని ఎన్నికల విధుల్లో పాల్గొన్నా ప్రతి ఎన్నికను కొత్తదిగానే భావించి, అప్రమత్తంగా ఉన్నప్పుడే ఎన్నికలను విజయవంతంగా నిర్వర్తించేందుకు వీలవుతుందన్నారు. నిర్వర్తించాల్సిన విధుల గురించి క్రమశిక్షణతో తెలుసుకొని.. ఆత్మవిశ్వాసంతో పోలింగ్ ప్రక్రియకు మిగతా 2లో...

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వేగవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో పట్టభద్రులకు చేస్తున్న మేలు వివరిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం చేపట్టిన ప్రచారం ముమ్మరం చేయాలని కోరారు. పట్టభద్రులను కలిసి ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఆలపాటి రాజేంద్రప్రసాదుకు వేసేలా అవగాహన కలిగించాలని చెప్పారు. రాష్ట్రంలో యువతకు ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి వివరించాలని కోరారు. మెగా డీఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వనుందని తెలిపారు. ఏడు నెలల్లోనే రూ.6,83,670 కోట్ల పెట్టుబడులు సాధించి 4,35,730 ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 6,100 కానిస్టేబుల్ నియామక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న ఇబ్బందులు కూటమి ప్రభుత్వంలో లేవన్నారు. ఉద్యోగులు, పింఛనర్లు ఒకటో తేదీ జీతాలు, పింఛన్లు అడిగితే అవమానపరిచిన వైసీపీ పాలనలా కాకుండా తమ ప్రభుత్వం వారందరినీ గౌరవంగా చూస్తున్నట్లు తెలిపారు. 476 జూనియర్ కళాశాలల్లో 3,619 కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవల పునరుద్ధరణ, 700 మంది సిబ్బంది సేవల పునరుద్ధరణతో సహా ఇంకా అనేక నిర్ణయాలతో పట్టభద్రులకు కూటమి ప్రభుత్వం మేలు చేసిందన్నారు. కూటమి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రం ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుకు అందించి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న మంచి పనులను వివరించాలని కోరారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, సీనియర్ నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, గుడివాక శివరావు, బండే రాఘవ, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, జనసేన నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, జనసేన కోడూరు, చల్లపల్లి గ్రామాల అధ్యక్షులు కోట రాంబాబు, బొందలపాటి వీరబాబు, నాయకులు కోసూరు శివాజీ, గరికపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ భీ పడాయి భీ పై అంగన్వాడీలకు శిక్షణ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం కౌతరం జడ్పీ హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు "పోషన్ భీ పడాయి భీ" కార్యక్రమంపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయ ఫ్లారెన్స్ శిక్షణనిస్తూ కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ విద్యావిధానం క్రింద అంగన్వాడీ పోషణ్ 2.0 లో పోషన్ భీ పడాయి భీ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. అంగన్వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా విద్యా కేంద్రాలుగా మార్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం అని పేర్కొన్నారు. 6 సంలు కంటే తక్కువ వయస్సున్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం తోపాటు ప్రతిరోజూ ప్రతిబిడ్డకు కనీసం రెండు గంటలపాటు అధిక నాణ్యతగల ప్రీ స్కూల్ బాల్య విద్యను మాతృభాషలో అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషించాలన్నారు. శిక్షణలో ఎసిడిపిఓ, సూపర్వైజర్ వాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రిపాలు ఇవ్వాలి

**- ఘంటసాల మండల ఐసీడీఎస్ సూపర్ వైజర్లు రమా నాగమణి, మేరి**

**ఘంటసాల, మేజర్ న్యూస్:** బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రిపాలు పట్టిస్తే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఘంటసాల మండల సూపర్ వైజర్లు టి.రమా నాగమణి, డి. మేరీలు తెలిపారు. మండల కేంద్రమైన ఘంటసాల జడ్పీ హైస్కూల్లో మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ, పఢాయి భీ శిక్షణ తరగతులు రెండో రోజు శుక్రవారం నిర్వహించారు. పోషకాహారం, విటమిన్లు, ఏయే పండ్లు, కూరగాయలు, పాలు, పాల పదార్థాల్లో ఏయే విటమిర్లు ఉంటాయో సూపర్ వైజర్లు రమా నాగమణి, మేరీ వివరించారు. అంగన్వాడీలకు వచ్చే గర్భిణీలకు ప్రసవించగానే అరగంట గంటలోపు చిన్నారికి ముర్రిపాలలోని కొలస్ట్రమ్ తాగిస్తే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని చెప్పారు. అన్ని విటమిన్లు, ఆహార లోపం వలన వచ్చే అనారోగ్యాలు, నివారణకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రదర్శన ద్వారా చూపిస్తూ వివరిస్తూ ఘంటసాల మండల ఐసీడీఎస్ సెక్టార్ల సూపర్ వైజర్లు రమా నాగమణి, మేరీలు శిక్షణ అందించారు. శిక్షణ పొందిన కార్యకర్తలు అంగన్వాడీలకు వచ్చే గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోంది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ.18.86.311ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో 116 మంది పేదల వైద్య ఖర్చులకు రూ.92,88,236 అందచేసినట్లు వివరించారు. పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదములు తెలిపారు.

నియోజకవర్గంలోని బందలాయిచెరువుకు చెందిన వేదాల శ్రీనివాసుకు రూ.25వేలు, భావదేవరపల్లికి చెందిన భోగాది రజనీకుమారికి రూ.20వేలు, పులిగడ్డకు చెందిన చాట్రగడ్డ రామారావుకు రూ.లక్షన్నర, అవనిగడ్డకు చెందిన చావా లక్ష్మీ తులసమ్మకు రూ.1,10,380లు, లంకపల్లికి కొప్పుల మల్లేశ్వరమ్మకు రూ.20వేలు, మందపాకలకు చెందిన అరవా స్వప్నకు రూ.37,378లు, అశ్వారావుపాలెంకు చెందిన కొండవీటి శివ నాగమల్లేశ్వరికి రూ.20వేలు, అవనిగడ్డకు చెందిన చింతాల వెంకటసాయికి రూ.20వేలు, లక్ష్మీపురం గ్రామానికి చెందిన సోమరౌతు వెంకట తాతారావుకు రూ.84,928లు, అవనిగడ్డకు చెందిన గరికిపాటి ఆంజనేయులుకు రూ.78,213లు, మందపాకలకు చెందిన బెల్లంకొండ లక్ష్మికి రూ.30,028, లక్ష్మీపురం గ్రామానికి చెందిన జన్ను శివలీలకు రూ.78,213లు, ఘంటసాలకు చెందిన దీవి శ్రీనివాసరావుకు రూ.37,477లు, చిలకలపూడికి చెందిన కైలా నాగమల్లేశ్వరరావుకు రూ.20,546, భావదేవరపల్లికి చెందిన పరిశె ఏడుకొండలుకు రూ.37,465, అవనిగడ్డకు చెందిన మోర్ల రామలక్ష్మికి రూ.28,800లు, చల్లపల్లికి చెందిన శీరం సత్యనారాయణకు రూ.78,213, నాగాయలంకకు చెందిన అందే వరలక్ష్మికి రూ.55వేలు, మంగళాపురానికి చెందిన ముచ్చు రియాన్ష్ కు రూ.74,670, గొట్టిపాటి గురు పవనుకు రూ.4లక్షలు, కొడాలి రవికుమారుకు రూ.5లక్షలు మంజూరు కాగా లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు.

## గ్యాలక్సీ ఎంపవర్డ్‌ను ప్రారంభించిన శామ్‌సంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, గెలాక్సీ ఎంపవర్డ్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. విద్యా రంగంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశంలో విద్యను మార్చడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమం రూపొందించబడింది. లెజెండరీ షూటర్, 2008 ఒలింపిక్ బంగారు పతక విజేత అభినవ్ బింద్రా సమక్షంలో ప్రారంభించిన ఈ చొరవ, ఆవిష్కరణ-ఆధారిత సంస్కృతిని పెంపొందించడం, బోధనా పద్ధతుల్లో సాంకేతికతను ఏకీకృతం చేయడం ద్వారా విద్యలో సృజనాత్మకతను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరావృతమయ్యే ఆన్-గ్రౌండ్, ఆన్‌లైన్ లెర్నింగ్ ఈవెంట్ల ద్వారా, ఇది రేపటి తరగతి గదులకు ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ నాయకుడిగా, విద్యావేత్తలు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక బోధనా పద్ధతులను స్వీకరించడంలో సహాయపడే భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న తరగతి గదులను సృష్టించడం ద్వారా విద్య యొక్క భవిష్యత్తును రూపొందించడానికి శామ్‌సంగ్ కట్టుబడి ఉంది.

## వరలక్ష్మి పార్థివదేహానికి కొల్లు రవీంద్ర నివాళులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మరణించిన 10 డివిజన్ ఇంచార్జ్ కోస్తా మురళీకృష్ణ భార్య పేర్ల వరలక్ష్మి పార్థివ దేహానికి పూలమాల వేసి రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు, జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలని విస్తృత ప్రచారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అధ్యాపకులు, ఉపాధ్యాయులు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ కోరారు. శుక్రవారం నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావుతో కలిసి అవనిగడ్డ లోని ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ, జనసేన, బీజేపీ బలపరిచిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కోమటిరెడ్డి చంద్రశేఖర్ పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ, పడాయి భీ శిక్షణా కార్యక్రమం రెండవరోజు కొనసాగింది. పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందనీ, పిల్లలు సమగ్రమైన ఎత్తు, బరువు పెరగాలంటే సమతుల ఆహారం అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. జడ్పీహైస్కూల్ హెచ్ఎం పి.వి.రమాదేవి, సూపర్వైజర్లు సిహెచ్. ఆదిలక్ష్మి, జె. విశ్రాంతమ్మలు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.

# జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి




**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ నాయకుల – కార్యకర్తల సమావేశంలో జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ ఆదివారం విజయవాడ, మొఘల్రాజపురం, పిబి సిద్ధార్థ ఆడిటోరియం లో మొట్టమొదటి సరిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశంను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు, సీనియర్ నేతలు, జనసేన పార్టీ శాసన సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంను జనసేన నియోజకవర్గ, మండల,గ్రామ నాయకులు, కార్యక ర్తలు, వీరమ హిళలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలానే ఉమ్మడి కృష్ణాజిల్లా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని గెలిపించుకోవాల్సిన బాధ్యత జనసైనికుల మీద ఎక్కువగా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, నందిగామ మండల పార్టీ ప్రెసిడెం ట్ కుడుపుగంటి రామారావు,నందిగామ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ తాటి శివ కృష్ణ, చందర్లపాడు మండలం పార్టీ ప్రెసిడెంట్ వడ్డెల్లి సుధాకర్, కంచికచర్ల మండలం పార్టీ ప్రెసిడెంట్ నాయిని సతీష్, వీరులపాడు మండలం పార్టీ ప్రెసిడెంట్ బేతపూడి జయరాజు, జనసేన నాయకులు గుడివాడ సాంబశివ రావు, బొమ్మిశెట్టి భాస్కర్ రావు, చలమల మధు,బండారుపల్లి సత్యనారా యణ, దేవి రెడ్డి శ్రీనివాస్ రావు, ఎర్రబడి సురేష్, పిఆర్పీ గోపాలకృష్ణ,, టీం పవన్ ఆర్మీ సభ్యులు నియోజకవర్గ జనసేన నాయకులు, మండల, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.



## తైక్వాండో పోటీలలో..
## సత్తా చాటిన ఏకత్వ పాఠశాల విద్యార్థులు



**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఇటీవల కాకినాడ లోని జవహర్లాల్ నెహ్రూ టెక్నా లాజికల్ యూనివర్సిటీ జ రిగిన అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలలో వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 61 కేజీల విభాగంలో కే వర్ధన్ సాయి రజత పతకం, 30 కేజీల విభాగంలో పి జయ రేణుక, ఎం లక్ష్మి సహస్ర, వి యశస్విని కాంశ్య పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఆత్మరక్షణ క్రీడలలో ఒకటైనటువంటి టైక్వాండో క్రీడను తమ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా టైక్వాండో శిక్షకులు తండు రత్న కాంత్ ని పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, పిఈటీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా బండి రామకృష్ణ నియామకం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గడిచిన 2024 ఎన్నికల్లో రామకృష్ణ సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యతను అప్పజెప్పారని రామకృష్ణ తెలిపారు. మచిలీపట్నం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో జనసేన టిడిపి బిజెపి శ్రేణులను సమన్వయ పరుచుకుంటూ కూటమి అభ్యర్థి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేస్తామని రామకృష్ణ తెలిపారు పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకుని కూటమి ప్రభుత్వ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని గ్రాడ్యుయేషన్ ఓటర్లకు బండిరామకృష్ణ పిలుపునిచ్చారు

## సార్వా పంటకు కాల్వ గట్లు సిద్ధం చేస్తున్నాం

**గోపు సత్యనారాయణ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సార్వా పంట సమయానికి కాల్వగట్లను సిద్ధం చేస్తున్నామని, పూడికతీతలు తీయించడం, జంగిల్ క్లియరెన్స్ పనులు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరు పంచాయితీలో గోపు సత్యనారాయణ అధ్వర్యంలో కానూరు నుంచి నందమూరు వరకు 7 కిలోమీటర్ల మేర ఉన్న పంటకాలువకు సంబంధించి జంగిల్ క్లియరెన్స్, గండ్లు పూడ్చివేత, కాలువ గట్లు బాగు చేయుట మొదలగు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామాన రైతులు స్వచ్ఛందంగా పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, సిద్దిరెడ్డి పాండురంగారావు, గమిడి రంగారావు, అల్లం పెద్దిరాజులు, జొన్నల రామాంజనేయులు, బోట్ల రాజేష్ పాల్గొన్నారు.




## ఎటుచూసినా భక్తుల కోలాహలం

**ప్రతిష్ట కార్యక్రమాలకు భారీగా మహిళలు**

**ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు**

**అమరావతి మేజర్ న్యూస్ :** ఈరోజు గురువారం ఉదయం 11.21 నిమిలకు ఏక కాలంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం ముందు నల్లరాతి ఏకశిలా గ్రానైట్ ధ్వజస్తంభం, నూతనంగా శ్రీ దక్షిణామూర్తి విగ్రహం, శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహం వద్ద దత్త పాదుకలు ప్రతిష్ట కార్యక్రమాలు తిలకించేందుకు భక్తులు హైదరాబాదు నగరంలోని చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బ్రహ్మశ్రీ వర్ధపర్తి కామేశ్వర శర్మ (వంశీ) సారథ్యంలో పండితులు శ్రీయుతులు యామిజాల చైతన్య శర్మ సాలూరు, వర్ధిపర్తి రవికుమార్,చీపురుపల్లి కిషోర్ శర్మ,బొబ్బిలి, ముక్కుపల్లి భాను శర్మ (వైజాగ్), గోడుగుల సతీష్ శర్మ (యాడిన్), ధర్భా సూర్యనారాయణ (హైదరాబాదు), బులుసు సంతోష్ (హైదరాబాదు), మండవల్లి సాయి (శ్రీకృష్ణ) శర్మ, ముట్నూరు లోకేష్ శర్మ తదితరులు పాల్గొని ప్రతిష్టలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం అర్చకులు రాజేశ్వర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు, శంకర మల్లికార్జున శర్మ, ఉక్కళం అనంత కృష్ణ ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న పూజలు, ప్రతిష్ట కార్యక్రమాలు ముగిశాయి.

## వైభవంగా శివకల్యాణం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వక్కలగడ్డ లోని శ్రీ శివ గంగమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీ శివకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభయ దాతలు పాగోలు లీలా ఫణికుమార్ – అశ్విని దంపతులచే సూర్యరంగనాథా చార్యులు శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. శివలింగానికి అభిషేకాలు, శ్రీశివగంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లీలాఫణికుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. పాగోలు వెంకటేశ్వరరావు, వీఆర్వో ఓగిరాల నాగమల్లేశ్వరరావు దంపతులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు

## ప్రేమికుల దినోత్సవంలో సేవాకార్యక్రమాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రేమికుల దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించిన ఆదర్శ ప్రేమికులు మాదివాడ రాము పద్మావతి దంపతులను పలువురు అభినందించారు. శుక్రవారం ప్రేమికుల రోజున ఈ ప్రేమ జంట వివాహం చేసుకొని 13వ వార్షికోత్సవములోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాదివాడ వారి కోదండ రామాలయ నిర్మాణ నిమిత్తం రూ.10,116లను ఆలయ కమిటీ మాదివాడ వెంకట సుబ్బారావుకు ఆలయ నిర్మాణ ప్రాంగణంలో అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు టి ఆనంద్ బాబు,మాదివాడ రాధాకృష్ణ, మాదివాడ విష్ణు నారాయణ మాదివాడ యోజిత్ తేజిత్ పాల్గొన్నారు. పద్మావతి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అశ్వరావు పాలెంలో గల కోదండ రామాలయంలో 108 రోజులపాటు రోజుకు 108 హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తుండగా రాము దంపతులు నువ్వుల నూనె డబ్బాను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం దివిసీమలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైల్డ్ హుడ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలను గుర్తించి తన వంతు సాయంగా రూ5.058 రూపాయల నగదును గ్రూప్ కార్యదర్శి లీలా కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నపరెడ్డి కృష్ణ, బండే శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ కార్యక్రమములో రాము కుటుంబ సభ్యులు దామెర్ల రాజా, కాగితాల లంక బాబు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**సామాజిక వేత్త కర్లపాటి**



**వత్సవాయి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలను పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించే కేంద్రాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వత్సవాయి లో జరిగిన అంగన్వాడీల శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్ గా హాజరై ప్రసంగించారు. నూతన విద్యా విధానానికి అనుబంధంగా మాతృభాషలో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంతరం బాలల ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్యను అందించడంలో అంగన్ వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వత్సవాయి మండల అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్స్ బీబీజాన్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రివర్యులు దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ లో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి తరానికి నిజమైన ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య అని, వారి కలల సాఫల్యానికి, నిరంతరం వారి ఆశయాల సాధన దిశగా అడుగు వేద్దామన్నారు. అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారు పేరైన దామోదరం సంజీవయ్య ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులని కొనియాడారు. రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య అని, ఆయన కేంద్ర మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు రూపొందించారని, ఆయన చేసిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయని చెప్పారు. బోనస్ చట్టాన్ని (ఆర్డినెన్స్) ప్రవేశపెట్టి కార్మికుల ప్రయోజనాలు సంరక్షించి బోనస్ సంజీవయ్యగా పేరు పొందారని అన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన దామోదరం సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా అందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారని కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సిహెచ్. కన్నమ్మ నాయుడు, సాంఘిక సంక్షేమశాఖ డిడి షేక్ షాహిద్ బాబు, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ సాల్మన్ రాజు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, సెక్షన్ సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్యకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మానవతావాదిగా, కార్మికవాదిగా, సామ్యవాదిగా దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య హయాంలో రాష్ట్రంలో లక్ష చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించారన్నారు. 54 లక్షల మంది కార్మికులకు సౌకర్యాలు కల్పించారన్నారు. సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలకు ఆరు లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశారన్నారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించటంతో పాటు, ఎస్సీ, బీసీల ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మానవతావాది సంజీవయ్య అని తెలిపారు. రాష్ట్రంలో నిరుపేద వృద్ధులకు ప్రభుత్వం ద్వారా పింఛన్ల పథకం ప్రవేశపెట్టిన ఘనత సంజీవయ్యకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, జనసేన చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు లింగం బాబూరావు, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, టీడీపీ వాణిజ్య విభాగం నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), జనసేన నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, కూటమి నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, బండే రాఘవ, దేగల రాఘవ, అడపా శ్రీను, కొండవీటి పాండురంగారావు, కొట్టె విజయ్, గరికపాటి హరిబాబు, బడే సుబ్బారావు, అన్నపరెడ్డి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి,'ఆలపాటి'ని గెలిపిద్దాం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను శ్రేణులు విస్తృతంగా తీసుకువెళ్లాలని బందరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్, శావల దేవదత్ అన్నారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27వ తేదీన జరుగుతున్న సందర్భంగా క్లస్టర్ నెంబర్ 7 ఇంచార్జ్, పల్లపాటి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఈడేపల్లి రామాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శావల దేవదత్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజేంద్రప్రసాద్ పట్టభద్రులంతా బ్యాలెట్ పేపర్లో అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న ఖాళీ గడిలో 1(ఒకటి) అంకె మాత్రమే పోలింగ్ స్టేషన్లో ఇచ్చిన పెన్ను వాడి ఓటు వేయాలని సూచించారు. ఏ ఇతర వ్యాఖ్యలు, బ్యాలెట్ పేపర్లో రాయకూడదన్నారు. పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటర్లు ఓటు వేసే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత కూటమి శ్రేణులపై ఉందన్నారు. ఆలపాటి అందించిన సేవలను ఓటర్ల ఇంటికి వెళ్లి వివరించి రాజేంద్రప్రసాద్ ను ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుల తరఫున తన గళం వినిపిస్తారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీని బహుమతిగా ఇద్దాం అన్నారు.

30 మంది ఓటర్లకు ఒక ఏజెంట్ ని నియమించుకున్నందున వారంతా ఓటర్లను పోలింగ్ బూత్ కు తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని 'ఆలపాటి' గెలుపుకు అంకితభావంతో, చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడో నెంబర్ క్లస్టర్ ఇంచార్జ్ పల్లపాటి సుబ్రహ్మణ్యం తో పాటుగా కార్పొరేటర్, మరకాని సమతా కీర్తి, నగర కార్పొరేషన్ ఇన్చార్జిలు, పి. వి. ఫణి కుమార్, హసీం బేగ్, గనిపిశెట్టి గోపాల్, మంచాల రాంబాబు, విన్నకోట శ్రీనివాసరావు, పడమట నాగరాజులు పాల్గొని దేవదత్తును సన్మానించారు.



## గుడివాడ నియోజకవర్గ పరిశీలకులుగా యలగాల నూకానమ్మ

**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ లో బిసి మహిళా నేత యలగాల నూకానమ్మ యాదవ్ ను గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పార్టీ అబ్జార్వర్ (పరిశీలకులు)గా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియమించినట్లు ఓ ప్రకటన ద్వారా ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా నూకానమ్మ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి,కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సరైన గుర్తింపు ఒక్క తెలుగుదేశం పార్టీలోనే వస్తుందని ఆమె అన్నారు,టిడిపి పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని,పార్టీ గౌరవన్ని కాపాడుతూ,అన్ని వర్గాల వారిని కలుపుకొని పార్టీకీ గుడివాడ ప్రజలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పార్టీ నాయకుల తో కలసి పని చేస్తానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పలువురు నూకానమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.



## దామోదరం సంజీవయ్య చేసిన సేవలు ఆదర్శనీయం

**విజయవాడ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి తదితరులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దామోదరం సంజీవయ్య నిరాడంబరత, నిజాయితీ, కార్య దక్షత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకి ఘన నివాళులు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** జాతిరత్నం దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద కమిషనర్ ధ్యానచంద్ర, దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య, 1960 నుండి 1962 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, ఆయన పాలనలో 1961 లో నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం శంకుస్థాపన జరిగిందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ, విద్య, ఆరోగ్యం, నీటి సరఫరా వంటి కీలక రంగాలలో ప్రవేశపెట్టిన సంస్కరణలు అభినందనీయమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, వియంసి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మానవతావాదిగా, కార్మికవాదిగా, సామ్యవాదిగా దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని అవనిగడ్డ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి కనపర్తి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి సంజీవయ్య హయాంలో రాష్ట్రంలో లక్ష చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించారన్నారు. 54 లక్షల మంది కార్మికులకు సౌకర్యాలు కల్పించిన సంజీవయ్య ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో నిరుపేదలకు ఆరు లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశారన్నారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించటంతో పాటు, ఎస్సీ, బీసీల ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మానవతావాది సంజీవయ్య అని తెలిపారు. రాష్ట్రంలో నిరుపేద వృద్ధులకు ప్రభుత్వం ద్వారా పింఛన్ల పథకం ప్రవేశపెట్టిన ఘనత సంజీవయ్యకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవతో పాటు పలువురు తెలుగుదేశం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చైర్మన్‌కి సత్కరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన మండవ కృష్ణకుమారి ని వారి కార్యాలయంలో నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా సంఘం నాయ కులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ నందిగామ శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశాలకు అనుగుణంగా,వారి సహకారంతో నందిగామను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని కోరారు.మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ నందిగామ పట్టణ ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకొస్తే అధికారులతో కలిసి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మండవ శ్రీనివాసరావు-కృష్ణకుమారి దంపతులను ఆర్య వైశ్య సంఘం నాయకులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు, 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మారం అమరయ్య,3వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఖాలిక్, నందిగామ ప్రభుత్వ హస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి కోటి, మనబోతుల శ్రీరామ్, బుచ్చిబాబు, నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు, సముద్రాల ఈశ్వరయ్య, మహంకాళి భాస్కరరావు,అడ్డగిరి కృష్ణమూర్తి, పరిశె మల్లికార్జునరావు,పులిపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పల్లోటిపాఠశాలలో "విద్యార్థినీ-విద్యార్థులపై తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల పాత్రపై అవగాహన సదస్సు



పెడన, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలో గల సెయింట్ విన్సెంట్ పల్లోటిపాఠశాల ప్రాంగణములో ప్రముఖ మానసిక నిష్ణాతులు ఫాదర్ బాల యేసుచే ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర పై అవగాహన సదస్సును ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు నిర్వహించుట జరిగిందని ఫాదర్ యాకోబు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినీ-విద్యార్థులలో మానసిక ప్రశాంతతను, నైతిక సామర్థ్యమును ఎలా పెంచాలో చక్కగా వివరించి అవశి గాహన కల్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ-విద్యార్థులు ఎలాంటి జాగురతలతో మసలుకోవాలో నేటి సమాజంలో బంగారు భవితకు ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయుల పాత్రను కూలంకుశంగా తెలియజేశారు. కార్యక్రమం తరువాత నాలుగు రకాల మనస్తత్వంగల తల్లిదండ్రులను గుర్తి చక్కని ఉదాహరణలతో మంచి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసి అవగాహన కల్పించిన ఫాథర్ బాలయేసు ని డీన్స్ రాజీవ్, బాలాజీ, శివజ్యోతి తో కలసి ఫాథర్ జాల యాకోబు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో ఘనముగా సత్కరించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## పెనుబంక కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది



ఘంటసాల, మేజర్ న్యూస్: రైతులు వెంటనే సస్యరక్షణ చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కే మురళీకృష్ణ రైతులకు సూచించారు. మండల పరిధిలోని వి రుద్రవరం గ్రామంలో మినుము పంటను రైతులుతో కలిసి ఏవో పరిశీలించారు ప్రస్తుతం ఎండ ఉధృతి ఎక్కువగా పెరగటంతో పెనుబంక కాండం పురుగు మొదటి నుంచి చివరి వరకు రసం పీల్చి మొక్కను నాశనం చేస్తుందన్నారు తద్వారా పూర్తిగా దిగుబడు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వెంటనే డైమితోఏట్ 400 మిల్లీ ఎకరాకు పది రోజులు రెండుసార్లు పిచికారి చేసుకోవాలని ఏవో తెలిపారు అలాగే పురుగు మందులు తీసుకునే టప్పుడ పూర్తి వివరాలతో రసీదు తీసుకుని పంట చివరి వరకు జాగ్రత్తగా పెట్టుకోవాలని తెలిపారు. వి ఏ ఏ బి దిలీప్ రైతులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, తాగునీటి సరఫరాలపై శ్రద్ధచూపండి




గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, నాణ్యమైన తాగునీటి సరఫరా, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ల నిర్వహణ తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, డిజిటల్ అసిస్టెంట్లు, ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు, కార్యకర్తలు, పారిశుద్ధ్య సిబ్బందితో గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ టి. విజయసారధి అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి,జిల్లా బిసి వెల్ఫేర్ ఏ డి జి రమేష్ విచ్చేసి మాట్లా డుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామాల్లోని పరిసరాల పరిశుభ్రతకు, రక్షిత తాగునీటి సరఫరాకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం బాధ్యతాయుతంగా చేపట్టాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో విజయసారధి మాట్లాడుతూ గ్రామలలోని శానిటేషన్ పనులను, డ్రైనేజీలాధునీకరణ పనులను, మంచినీటి పథకాల పనితీరుపై ప్రచారం వహించాలని ఆయన సూచించారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో అన్ని గ్రామాలలో పారిశుధ్యం, స్వచ్ఛ తాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు 15 రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం వంటివి క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. అలాగే గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెవిఎల్ నరసింహారావు పంచాయతీలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల అమలు తీరును వివరించారు. సమావేశంలో మండల పరిషత్ ఏఓ ఎండి ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 108 ఓఈ వెంకటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలి



చల్లపల్లి, మేజర్ న్యూస్ : 108 అంబులెన్స్ పని చేసే కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న 108 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ వెంకటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని జిల్లా మాల మహానాడు. అధ్యక్షుడు దోవా గోవర్ధన్ డిమాండ్ చేశారు. 108 ఓఈ వేధింపులు భరించలేకపోతున్నామంటూ న్యాయం చేయాలని పలువురు ఉద్యోగులు శుక్రవారం గోవర్ధనన్ను కలిశారు. ఈ సందర్భంగా చల్లపల్లిలో గోవర్ధన్ విలేకర్లతో మాట్లాడుతూ, ఓఈ వెంకటేశ్వరరావు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను మానసికంగా వేధిస్తూ ఉద్యోగపరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ, ఇప్పటికే పలువురిని విధుల నుంచీ తప్పించారని తెలిపారు. చల్లపల్లి ఈఎంటీ బసవ రాజు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనతో సిబ్బందిని వేధించిన సంఘటనలు వెలుగుచూస్తున్నాయని చెప్పారు. బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలనీ, ఓఈ వెంకటేశ్వరరావును విధుల నుంచీ తొలగించకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దాసి బసవరాజు, సిబ్బంది, పలువురు మద్దతుదారులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మోత్సవాలు



పెడన,మేజర్ న్యూస్: దేవాంగ కులమాతృకం శ్రీమత్ చౌడేశ్వరిదేవి జ్యోతిర్మహోత్సవాలు గురువారం రాత్రితో ముగిశాయి. ఈ మేరకు చివరి రోజున అమ్మవారి నీ మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో, భారీ బాణాసంచా కాల్చుకుంటూ పట్టణ ప్రధాన రహదారుల గుండా ఊరేగింపును నిర్వహించారు. ఈ మేరకు ఊటుకూరి ఏకనాథ్ సుధీర్ కుమార్ హేమ కనకదుర్గ నాగరాణి దంపతులు ప్రత్యేక హోమాలు నిర్వహించి, అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేశారు.ఈ యొక్క ఉత్సవాలలో వివిధ రకాల దేవతామూర్తుల వేషధారణలో భక్తులు ధరించారు. అంతేగాక మహిళలు కోలాటాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్న పిల్లలు సైతం వేషధారణలో ధరించడంతో భక్తులను ఆకర్షించాయి. అమ్మవారి విగ్రహ రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వటంతో అమ్మవారిని చూసి భక్తులు తరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి వారి వేలం పాటలు

జగ్గయ్యపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ : మండలంలోని ముక్త్యాల గ్రామములో పావన కృష్ణానది తీరమున వేంచేసియున్న శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానము, శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానములో మహా శివరాత్రి-2025 సందర్భంగా ది.ఈ నెల 24 నుండి ఈ నెల 28 వరకు అనగా '5' రోజులు కాలపరిమితికి గాను లడ్డు, పటికబెల్లం ప్రసాదము విక్రయము చేసుకొను లైసెన్సుకు ఈ నెల 17న సోమవారం దేవస్థాన ప్రాంగణములో దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలము పాట నిర్వహించబడును. ఆసక్తి కలవారు రు.10,000/- లు ధరావత్తు చెల్లించి సదరు వేలముపాటలో పాల్గొనవచ్చునని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి ఎల్. ఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు. వేలము పాట అనంతరం హెచ్చుపాట సొమ్ము మొత్తము వెంటనే చెల్లించాలని కోరారు.

## రహదారుల ఇబ్బందులన్నీ తొలగిస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ, మేజర్ న్యూస్ : పట్టణంలో ప్రధాన రహదారులలో మట్టి, దుమ్ము లేకుండ ఉండేల కేంద్ర నుండి ప్రతేకంగా గుడివాడకు నిధుల రావడం జరుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలపాలని కోరుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే రాము జావాబు చేబుతూ గుడివాడను క్లీ అండ్ గ్రీన్గా మార్చడం తన లక్ష్యమన్నారు. అందులో భాగంగా త్వరలో విజయవాడ రోడ్డులోని ఫ్లైఓవర్ బిడ్జి నుండి రోడ్డుపై ఎక్కడ దుమ్ము అనేది కనబడదన్నారు. దానికి కావలసిన నిధులను కేంద్రం త్వరలోనే గుడివాడకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తాను ప్రతిరోజు గుడివాడలో పర్యటించి సమస్యలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు అన్ని విధిలుగా ప్రయత్నాలు చేస్తున్నానన్నారు. మరో 3నెలలో గుడివాద ముఖ చిత్రం పూర్తిస్థాయిలో మారిపోతుందన్నారు. ఉపాధ్యాయులు మీ పూర్తి మద్దతును ఆలపాటి రాజేంద్రప్రసాద్కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్కాంకరరావు, ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి.వి.ఎం.డి ప్రసాద్, ఏ.ఎస్.వి ప్రసాద్, మడక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న స్టేడియం అధ్వర్యంలో 10కె రన్

### స్టేటియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి



గుడివాడ, మేజర్ న్యూస్: పర్వతనేని జగన్మోహనరావు వర్ధంతిని పురస్కరించుకుని స్టేడియం అధ్వర్యంలో ఈ నెల 16వ తేదిన 10కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దా? పొట్లూరి వంశీకృష్ణలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యలవర్తి మాట్లాడుతూ ఈ నెల 16వ తేది ఉదయం 6గం.లకు జగన్మోహనరావు మెమోరియల్ అధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో పురుషులకు 10కె రన్, 6కె రన్ స్త్రీలు, బాలబాలికలకు, 4కె రన్ 12సం.లలోపు బాలబాలికలకు వేరువేరుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10కె రన్లో విజేతలకు మెదటి బహుమతిగా రూ6,116, 2వ బహుమతిగా రూ.4,116, 3వ బహుమతిగా రూ3,116, 4వ బహుమతి నుండి 6వ బహుమతులుగా 1,116, 7 బహుమతి నుండి 10వ బహుమతులుగా 516, 11 నుండి 15 వరకు ఒక్కోరికి 316లు అందించడం జరుగుతుందన్నారు. 6కె, 4కె రన్లో విజేతలకు కూడ నగదు పురస్కరం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేడియం కమిటి సభ్యులు వల్లభనేని లక్ష్మీకృష్ణవరప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్క్‌లో సందర్శకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కమిషనర్ ధ్యానచంద్ర






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పార్క్‌కు వచ్చే సందర్శకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిల్ రోడ్డు, మదర్ తెరెసా జంక్షన్, వెటర్నరీ కాలనీ ప్రాంతాలని పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెటర్నరీ కాలనీలో ఉన్న పార్కును సందర్శించి, అక్కడ వచ్చిన ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన ప్రతి సమస్యకి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంచేందుకు మరమ్మతులన్ని పూర్తి చేసి ప్రజలకు సత్వరంగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. తదుపరి, ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్లో ఉన్న ప్లేగ్రౌండ్ పరిశీలించి, ప్రజలు ఆడుకునేందుకు వీలుగా ప్లే గ్రౌండ్ మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. టిక్కిల్ రోడ్, మదర్ తెరిసా జంక్షన్ ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. డ్రైన్ ల లో పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ, తీసిన పూడికలన్నీ కూడా వెంటనే తీసేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాలను చూసి ఎప్పటికప్పుడు తరలించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు మీద ఉన్న పాత వాహనాలను పోలీసువారి సమన్వయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

### రీ వెరిఫికేషన్ క్యాంప్‌లో

## వసతులు లేక దివ్యాంగులు అవస్థలు

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో దివ్యాంగుల సర్టిఫికెట్ల రీ వెరిఫికేష న్ కోసం ఏర్పాటుచేసిన సదరన్ కేంద్రం లో వసతులు లేక వికలాంగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గురు శుక్ర శనివారాల్లో నిర్వహించనున్న ఈ వెరిఫికేషన్ క్యాంపుల్లో రోజుకి 60 మంది చొప్పున దివ్యాంగుల పరిశీలించివారికి ఎంత శాతం అంగవై కల్యం ఉన్నది అని నిర్ధారించి మరల సర్టిఫికెట్లను జారీ చేసేందుకు ప్రభుత్వం ఈ క్యాంపు లను ఏర్పాటు చేసింది. గురువారం ఈ క్యాంపు వచ్చిన వారు డాక్టర్ ఆలస్యంగా రావడంతో సాయంత్రం వరకు చాలా ఇబ్బందులను ఎదు ర్కొన్నామని పలువురు దివ్యాంగులుపాత్రికేయులకు తెలిపారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు దివ్యాంగులను వైద్యశాలకు రమ్మన్న 10 గంట ల తరవాతే డాక్టర్ రావటంతో దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేవ లం టెంట్ వేశారని విరిగిపోయిన కుర్చీలు వేశారని మంచినీళ్లు తప్ప ఏమీ ఏర్పాట్లు లేవని దివ్యాంగులమైన తాము వైద్యశాల మెట్లు ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నామని తమకు కనీసం ఏ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలి అని చెప్పేందుకు కూడా ఎవరు లేరని దివ్యాంగులు ప్రసాద్, వకనకలక్ష్మిలు వాపోయారు. ప్రభు త్వం దివ్యాంగుల సర్టిఫికెట్లను ఇంటి వద్ద పరిశీలించి వారికి అర్హత ఉందో లేదో నిర్ధారించుకుంటే తమకు ఈ ఇబ్బందులు ఉండేవి కావని వైద్యశాలకు రమ్మని గంటల తరబడి కూర్చోబెట్టడంతో షుగర్ పేషెంట్లు ఇతర సమస్యలు ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఊళ్లో వారు తమ ఇళ్లకు వెళ్లి భోం చేసి వచ్చిన బయటనుంచి వచ్చిన వారు కనీసం అల్పాహారం కూడా లే కపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. దివ్యాంగుల సర్టిఫికెట్ల పరిశీలన కోసం వేరే ప్రాంతం నుంచి డాక్టర్లను కేటాయించడంతో వారు రావడం ఆలస్యం కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుస్తోంది.

**అల్పాహారం ఏర్పాటుచేసిన పాత్రికేయ సంఘాలు.....**

దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను గమనించిన జగ్గయ్య పేటలోని పాత్రికేయ సంఘాలు దివ్యాంగులకు మధ్యాహ్నం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ విషయం తెలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రభుత్వ వైద్యశాలకు విచ్చేయగా దివ్యాంగులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. వారి సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ దివ్యాంగులకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. పరిశీలనకు వచ్చిన వైద్యులతో సంప్రదించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తగిన ఏర్పాట్లు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

## 15, 16 తేదిలలో జరిగే మెగా గృహ రుణాల మేళ

### బ్యాంక్ ఛీఫ్ మేనేజర్ ముకుందరావు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** వినియోగ దారులకు అన్ని విధాలుగా బ్యాంక్ సేవలను అందించేందుకు భారతీయ స్టేట్ బ్యాంకు అందుబాటులో ఉంటుందని, ఈ నెల 15, 16 తేదిలలో మొయిన్ బ్రాంచ్ లో గృహ రుణాల మోగా మేళాను నిర్వహిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఛీఫ్ మేనేజర్ బి. ముకుందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ సేవాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శని, ఆదివారంలో ఖాతాదారులకు ఇంటి నిర్మాణం, గృహల కోనుగోలుపై ప్రతేకంగా మేళాను నిర్వహిస్తునమన్నారు. ఈ రుణాలు అందించేందుకు మొయిన్ బ్రాంచ్లో ప్రతేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు, ఈ సదవకాశాన్ని పట్టణా, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ ముకుందరావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

## జర్నలిస్టు నాయకులపై కేసు నమోదుకు కోర్టు ఆదేశాలు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన అనేక అవినీతి అక్రమాలు అవకతవకలపై జగ్గయ్యపేట పోలీస్ వారిని కేసు నమోదు చేసి విచారణ జరిపించవలసిందిగా జగ్గయ్యపేట మున్సిపల్ కోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సీనియర్ జర్నలిస్ట్ సి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసు వివరాల ప్రకారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు, ఏవి శ్రీనివాస్ రావు, యు వెంకట్రావు, కంచల జయరాజులు యూనియన్ పేరుతో అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారని వీరి వలన జర్నలిస్టులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని గతంలోనే ప్రభుత్వానికి, యూనియన్ కు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో జగ్గయ్యపేట కోర్టులో సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ద్వారా ఐ.వి సుబ్బారావు, ఏవి శ్రీనివాస్ రావు. యు వెంకట్రావు, కంచల జయరాజులు పై కేసు వేసినట్లు సందల శ్రీనివాస రావు కేసు వేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకుల ముసుగు లో యూనియన్ నాయకులు యూనియన్ నిబంధనలను పాటించకుండా సొంత ప్రయోజనాల కోసం నిధులను స్వాహా చేయటమే కాకుండా సుదీర్ఘ కాలం పాటు తామే నేతలుగా చెలామణి కావాలని దుర్బుద్ధితో వ్యవహరిం చడం, ఆంధ్రప్రదేశ్ యూనియన్ కు రావలసినటు వంటి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ క్లబ్ వాటా రాకుండా చేయటం సభ్యత్వాల ముసుగులో దొంగ సభ్యత్వా లను నమోదు చేసి ప్రభుత్వానికి తప్పుడు నివేదికలను సమర్పించడం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా శాఖలను నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగకుం డా ఏకపక్షంగా వ్యవహరించటం డైరీల పేరుతో నిధుల సేకరణ జర్నలిస్టుల సంక్షేమ నిధి జర్నలిస్టు యూనియన్ భవనాల అభివృద్ధికి నిధులు సేకరణలో పారదర్శకత లేకపోవడం విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఎన్టీఆర్ జిల్లా జర్నలిస్టు సభ్యులను చేర్చకపోవడం వంటి అనేక అంశాల పై వేసిన కేసు పై జగ్గయ్యపేట పోలీసు వారిని విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక న్యాయస్థానం వారు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు.

## పుల్వామా దాడిలో అమరులైన జవాన్లను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి




**గుడివాడ, మేజర్ న్యూస్:** పుల్వామా దాడిలో అమరులైన జవాన్లను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుని వారికి ఘనమైన నివాళులు అర్పించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కే) అన్నారు. శుక్రవారం స్థానిక చౌదరిపేటలోని శిరీష ఫౌండేషన్లో బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్కె అధ్వర్యంలో దేశ సేవలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 బ్లాక్ డే సందర్భంగా పుల్వామా దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళు లర్పించడం జరిగిందన్నారు భారతదేశంలో మనమంతా సంతోషంగా ఉన్నామంటే కేవలం దేశంలో కోసం పనిచేస్తున్న జవాన్లు కారణమన్నారు. ఇలాంటి సైనికులు వీర మరణం పొందినప్పుడు భారతీయులుగా వారినికి ఘనమైన నివాళ్ళు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోనం గోపిక, పండు, రీటా, లంకా రాంబాబు, చరణ్,, శిరీష ఫౌండేషన్ సభ్యులు పిల్లలు పాల్గొన్నారు.



## ఆత్మహత్యకు ప్రయత్నించిన యువతని కాపాడిన గుడివాడ రూరల్ పోలీసులు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ మండలం, దొండపాడు కాలువ సమీపంలోని నాగన్న చెరువు వద్ద నివాసముండే విజయకుమారి కాలువలో దూకి ఆత్మహత్య యత్నం చేస్తుకోవాలని ప్రయత్నిస్తున్న సమయంలో తాలుకు పోలీస్టేషన్ సిబ్బంది కుమారిని కాపాడినట్లు రూరల్ పోలీస్టేషన్ ఎస్.ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొండపాడు కాలువ సమీపంలోని నగన్న చెరువు వద్ద నివాసముండే బలే నాగరాజు, నాగదుర్గల కుమార్తె భలే విజయకుమారి ఆమె తల్లిదండ్రుల మధ్య చిన్న ఘర్షణ రావడం జరిగిందన్నారు. దీంతో మనస్థాపం చెందిన విజయకుమారి సమీపంలోని దొండపాడు కాలువలో దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోబోతుండగా, అసయంలో గస్తీలో ఉన్న తాలూకా పోలీస్ ఆమెను కాపాడి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం ఎస్ఐ చంటిబాబు ఆమెను మాత శిశు సంరక్షణ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు

## అన్న క్యాంటీన్‌లలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్‌లలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం కొరకు విచ్చేసిన ప్రజలను ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ భవనం మొత్తం పర్యటించి వాడుక నీరు, త్రాగునీరు సక్రమంగా వస్తుందా లేదా అని పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారం తీసుకునేందుకు వచ్చే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని. పారిశుధ్య నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరుపుతూ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ అవగాహన కొరకు వీయంసీలో ప్రత్యేక స్టాల్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, దాని ప్రత్యామ్నాయంగా పర్యావరణ హితమైన వస్తువులు చూపించే ప్రత్యేక స్టాల్ ను సందర్శించారు. పర్యావరణహితమైన వస్తువులే వాడాలని, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజలకు, వినియోగ దారులకు, అమ్మేవారికి, అవగాహన కల్పించే విధంగా ప్రతి సర్కిల్లో స్టాల్ను ఏర్పాటు చేయాలని ఒకసారి వాడే పడేసే ప్రతి ప్లాస్టిక్ వస్తువుకి ప్రత్యామ్నాయలు చూపిస్తూ సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లను కొలిచే స్క్రూ గేజ్ తో ప్లాస్టిక్ కవర్లను స్వయంగా తానే కొలిచి చూశారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ను స్క్రూ గేజ్ తో కొలిచి చూశారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవకుండా పర్యావరణానికి హాని కల్పించేవని, ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ**





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 27న జరిగే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వారి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేరు ముందు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ కోరారు. శుక్రవారం ఉదయం పటమట లోని త్రివేణి కాలేజీలో, భారతి నగర్ వెస్టిన్ కాలేజీలలోనీ పట్టభద్రులైన అధ్యాపకులను గద్దె అనురాధ కలిసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఆ కళాశాలలోని విద్యార్థులను కలిసి వారి తల్లిదండ్రుల్లో పట్టభద్రులైన ఓటర్లు ఉంటే వారిని కూడా ఆలపాటిరాజేంద్ర ప్రసాద్ కు ఓటు వేయాలని తెలియజేయమని చెప్పారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ అభివృద్ధికి ఆచూకీ నారా చంద్రబాబు నాయుడు అని కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దానికి నిదర్శనం అన్నారు. ఇటీవల జరిగిన దావూస్ పర్యటనలో చైనా తరువాత తమ తెలంగాణలోని హైదరాబాద్ నగరం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ చెప్పారని, కానీ హైదరాబాద్ ను అంతలా రూపుదిద్దున దార్శినికుడు చంద్రబాబు నాయుడు అన్నారు. అంతాలా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెంది మిగిలిన రాష్ట్రల కంటే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో, పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలంటే శాసన మండలిలో కూడా కూటమి ప్రభుత్వ బలంగా ఉండేందుకు రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరేపి ఈశ్వర్, నర్రా కిషోర్, వీరంకి డాంగే కుమారి, గరికపాటి శ్రీనివాస్ (బద్రి), కర్నా రమేష్, నాసర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ఎన్డీయే కూటమి లక్ష్యం

**ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**







**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలందరీ సంక్షేమం,అభివృద్ధితో పాటు ఆరోగ్య సంరక్షణ కూడా ఎన్డీయే కూటమి లక్ష్యమని, ఆ విధంగానే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. నలుగురు లబ్ధిదారులకు అందజేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 4 గురికి రూ.4,71,894 లు మంజూరయ్యాయి. ఈ లబ్ధిదారుల్లో తిరువూరు నుంచి 3గురు, విజయవాడ వెస్ట్ నుంచి ఒకరు వున్నారు. యాక్సిడెంట్ కారణంగా బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్న సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2,72,174 లు చెక్కును తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు మండలం గొల్లమందల గ్రామానికి చెందిన బోజెడ్ల ఉషారాణికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2,72,174 ల చెక్కును ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు.

అలాగే తిరువూరు పట్టణంలో బెస్తాబ జార్‌కి చెందిన మునుకుంట్ల శ్రీనుకి సీఎంఆర్ఎఫ్ కింద రూ.1,43,502లు, గంపలగూడెం మండలం దుందర్లపాడు గ్రామానికి చెందిన కలసాని లక్ష్మీకి సీఎంఆర్ఎఫ్ కింద రూ 26,218లు మంజూరైయ్యాయి. తిరుపూరు నుంచి చెక్కులు అందుకోవటానికి రాలేకపోయిన మునుకుంట్ల శ్రీను, కలసాని లక్ష్మీకి వారి చెక్కులను తిరువూరు నాయకులు అందజేసి లబ్ధిదారులకు అందజేయాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు క్వారీ ప్రాంతానికి చెందిన షేక్ సోహైల్ కి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.30,000 చెక్కును ఆమె కుమారుడు షేక్ షాబాషి అందుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చెక్కులతోపాటు సీఎం చంద్రబాబు పంపించిన సందేశ పత్రాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, గంపల గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రెగళ్ల వీరారెడ్డి, గంపలగూడెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు మానుకొండ రామకృష్ణ (ఎంఆర్కే), తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్, టిడిపి నాయకులు కామా దేవరాజు, సంకె విశ్వనాథం పాల్గొన్నారు.

# పట్టణంలో కమిషనర్ రమణ బాబు పర్యటన



**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** క్షేత్ర స్థాయి పర్యటన "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ " కార్యక్రమములో భాగముగా నందిగామ పురపాలకసంఘ కమీషనర్ ఇ.వి. రమణ బాబు వారు తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసే ఇంటిలో కంపోస్ట్ తయారు చేసి సేంద్రీయ ఎరువుగా మార్చే ప్రక్రియలో భాగముగా ప్రజలకు అవగాహన కల్పించారు.సదరు సేంద్రీయ ఎరువు తయారు చేసే ప్రక్రియలో భాగముగా జి. సరిత, 3వ వార్డులో, యం. రాధిక,14వ వార్డులో వారి యొక్క గృహమునందు స్వయముగా తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి, పొగాకు కాడలను నీరులో నానబెట్టి సేంద్రీయ పురుగు మందుగా ఉపయోగించుకొని వారి ఇంటిలో మొక్కలను పెంచుతున్నారు. యం.



రాధిక,14వ వార్డు, జి. సరిత, 3వ వార్డు వారిని కమీషనర్ వారు స్వయముగా అభినందించి వారికి ప్రశంసా పత్రం కమీషనర్ వారు అందజేశారు. అదేవిధముగా ప్రతిరోజు పట్టణములో రైతు బజారు పరిధిలో ఏర్పాటు చేయబడిన అన్నా క్యాంటీన్ ను కమీషనర్ వారు తనిఖీ చేశారు. సదరు తనిఖీ సమయమున చిన్న పిల్లలు కూడా క్యాంటీన్‌లో టిఫిన్ చేయుట గమనించి చిన్న పిల్లల మాటలకు ముగ్ధులయినారు. పట్టణములోని రామన్నపేట రోడ్డులో కారం మిల్లు వద్ద ఇంటి నుండి నేరుగా రోడ్డు మీదకు పారుచున్నందున సదరు సమస్యను పరిష్కరించు నిమిత్తము మురుగు నీరును జిల్లా కోర్టు వద్ద ఉన్న కల్వర్ట్ లోనికి ప్రవహించే విధముగా చర్యలు తీసుకొనవలసినదిగా తెలియజేశారు. ఈ పర్యటనలో కమీషనర్ వారితో పాటు జె.ఫణిశ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టి. గురునాథం,శానిటరీ ఇన్స్పెక్టర్ సచివాలయ వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీస్, ఫిట్టర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.





## స్కూల్ ఫీజులు నిమిత్తం గద్దె క్రాంతి ఆర్థిక సహాయం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** 8వ డివిజన్ ఇజ్రాయిల్ పేటకు చెందిన పచ్చగళ్ల యోనారాజు చనిపోవడంతో ఆయన భార్య పచ్చిగళ్ళ చిన్నారి తన ఇద్దరు కుమార్తెల చదువుకు ఇబ్బంది నేపథ్యంలో శుక్రవారం ఉదయం గద్దె క్రాంతి కుమార్ ఇజ్రాయెల్ పేటలోని వారి ఇంటికి వెళ్లి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ తండ్రి చనిపోవడంతో పచ్చిగళ్ళ సంజన, సాక్షి ఇద్దరు ఆడపిల్లలు చదువులు మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకు తాను ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.

**బడ్డీకొట్టులో సరుకులు నిమిత్తం 3 వేలు ఆర్థిక సహాయం**

ఇజ్రాయిల్ పేటకు చెందిన కర్ర ఎస్తేరమ్మ ఉపాధి నిమిత్తం బడ్డీ కొట్టు నడుపుకునేందుకు సరుకులు కొనుగోలు నిమిత్తం గద్దె క్రాంతి కుమార్ రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామకృష్ణ, బద్దూరి వీరారెడ్డి, మెరకనపల్లి నాగేశ్వరరావు, రెడిపొంగు జైహింద రావు, బొప్పూరి భవాని, కర్రా సురేష్, బొప్పూరి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబా మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణం కమనీయం
## రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం 124వ వార్షికోత్సవం







**అమరావతి మేజర్ న్యూస్ :** శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణం, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం 124 వ వార్షికోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, అమ్మవారి అర్చక స్వామి శ్రీ రాజేశ్వర్ కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం 124 వ వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు,ఆలయ ధర్మకర్తలు ఏనుగుల కృష్ణా రెడ్డి, నరసింహారెడ్డి, సత్తిరెడ్డి, కృష్ణా రెడ్డి, స్వామి వారి సేవకులు ఉక్కళం అనంత కృష్ణ, శంకర మల్లిఖార్జున శర్మ, ఇనుమర్తి సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు. భక్తులు శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణం వీక్షించిన భక్తులు వారికి తలంబ్రాలు పోశారు. పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసి అక్షితలు వేసి భక్తులను దీవించారు.

## నేడు లయన్స్ ఉచిత నేత్రవైద్య శిబిరం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌లో శనివారం ఉదయం 11 గంటలకు ఉచిత నేత్ర వైద్య శిబిరము నిర్వహిస్తామని, వైద్య పరీక్షలు అనంతరం అవసరమగువారికి తర్వాత ఉచితముగా కంటి శుక్లములకు ఆపరేషన్ చేసి కళ్ళజోళ్ళు అందిస్తామని, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకటేశ్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999